తల్లిని మించిన దైవం లేదు

- శతాధిక మాతృమూర్తికి పాదాభివందనం చేసిన మాజీ మంత్రి

శతాధిక మాతృమూర్తికి పాదాభివందనం చేస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, ఫిబ్రవరి 20 : ఈ సృష్టిలో తల్లిని మించిన దైవం లేదని మాజీ మంత్రి నిరంజన్‌రెడి పేర్కొన్నారు. మండలంలోని మెంటపల్లిలో మాజీ సర్పంచ్ పురుషోత్తంరెడ్డి తల్లి మాణిక్యమ్మకు నిర్వహించిన శతాధిక ఉత్సవాలకు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాతృమూర్తికి పాదపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటువంటి వేడుకలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు పరిష్కరించాలి

- ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి

రికార్డులు తనిఖీ చేస్తున్న ఎస్పీ

వీపనగండ్ల, ఫిబ్రవరి 20 : నిర్ణీత గడువులోగా పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ను మంగళవారం ఆమె తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కేసుపై సమగ్రంగా దర్యాప్తు నిర్వహించి నేరస్తులకు శిక్ష పడేలా సాక్ష్యాధారాలు సేకరించించే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. వాహన తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించి ప్రమాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై నందికర్, సిబ్బంది పాల్గొన్నారు.

నిందితుడికి ఏడాది జైలు శిక్ష

వనపర్తి టౌన్ /గోపాల్‌పేట, ఫిబ్రవరి 20 : రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడికి ఏడాది జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధించినట్లు ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి తెలిపారు. గోపాల్‌పేట ఎస్సై హరిప్రసాద్ వివరాల ప్రకారం గోపాల్‌పేట పీఎస్ పరిధిలో 2015, ఆగస్టు 5న నర్సింగాయపల్లి గ్రామానికి చెందిన గగనం ఎల్లప్ప వనపర్తికి సొంత పనుల నిమిత్తం వెళ్లేందుకు రోడ్డు పక్కన నిలబడి ఉండగా వనపర్తి నుంచి లింగస్వామి ఏపీ22ఏఈ 6112 నెంబర్ గల బైక్‌ను వేగంగా నడుపుకుంటూ వచ్చి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు కావడంతో మహబూబ్‌నగర్‌లోని ఎస్వీఎస్ దవాఖానకు తీసుకెళ్లి అక్కడి నుంచి హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి కోడలు ఊషమ్మ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై సైదులు కేసు ఇన్వెస్టిగేషన్ చేసి రోడ్డు ప్రమాదం కేసులో పాన్‌గల్ మండలం రేమద్దల గ్రామానికి చెందిన లింగస్వామిపై 14మంది సాక్షులతో చార్జ్‌షీట్ వేశారు. అప్పటి నుంచి వనపర్తి జిల్లా సెకండ్ అడిషనల్ కోర్టులో ఈ కేసు నడుస్తుందన్నారు. పబ్లిక్ ప్రాసిక్యుటర్ సునీత, కోర్టు కానిస్టేబుల్ రమేశ్ 14మంది సాక్షులను జడ్జి ఎదుట ప్రవేశపెట్టగా నేరం రుజువు కావడంతో జడ్జి జానకి నేరస్తుడికి ఏడాది జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యుటర్, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

తాగునీటి ఇబ్బందులు రానియొద్దు

ఇటిక్యాల, ఫిబ్రవరి 20: రాబేయే వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని మిషన్ భగీరథ (ఇంట్రా) ఈఈ శ్రీధర్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయములో మంగళవారం ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు వాటర్‌మెన్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి పైప్‌లైన్లు లీకేజీలు ఉంటే సరిచేసుకోవాలన్నారు. అలాగే అందుబాటులో ఉన్న బోర్లను వినియోగంలోకి తేవాలని, తాగునీటిని క్లోరినేషన్ చేసి సరఫరా చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో అజర్‌మొహినొద్దీన్, ఏఈ వంశీసాగర్, పీఆర్ఏఈ పాండురంగారావు. ఎంఈవో రాజు, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యం దిశగా అడుగులేయాలి

మానవపాడు, ఫిబ్రవరి 20 : విద్యార్థులు లక్ష్యం దిశగా అడుగులు వేయాలని జిల్లా నోడల్ అధికారి హృదయరాజు అన్నారు. మండల కేంద్రంలోని గంగు వెంకటకృష్ణారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన వార్షికోత్సవానికి ఈయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇంటర్ విద్య ఎంతో కీలకమని మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ప్రిన్సిపాల్ పద్మావతి మాట్లాడుతూ కళాశాలలో చదివిన 9 మంది విద్యార్థులు ఇటీవల స్టాఫ్ నర్సులుగా ఉద్యోగాలు సాదించారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని చదవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం అవసరం

గద్వాలటౌన్, ఫిబ్రవరి 20 : స్థిరమైన అభివృద్ధి కోసం, లక్ష్యాలను సాధించడంలో కొత్త సాంకేతికలు, శాస్త్రీయ పరిజ్ఞానం అవసరమని సీఎస్ఐఆర్, సీసీఎంబీ హైదరాబాద్ ప్రాజెక్టు సైంటిస్ట్ ప్రవంతి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంఎఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఒక రోజు జోనల్ లెవల్ వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి ఆమెతో పాటు ఎమ్మిగనూర్ ఎస్ఎంఎల్ ప్రభుత్వ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ దేవానందం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీసోర్స్ పర్సన్‌గా కళాశాల విద్యార్థులు రాణించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కలందర్‌షాషా, వైస్ ప్రిన్సిపాల్ శ్రీపతినాయుడు, లవీన మంజులత, అధ్యాపకులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 20 : ఆత్మకూర్ న్యాయస్థానంలో మార్చి 9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన జడ్జి సునీత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రజిని మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, MOHAMMED SADIQ S/o MOHAMMED BABAR, R/o H.No: 5-4-85/F/19/1-A,Tayyab Nagar, Ramaiah Bowli, Mahabubnagar Town and Dist. T.S., hereby state my Son name changed from SHAIK MOHAMMED ABDUL RAHMAN (old name) to SHAIK MOHAMMED ALI (new name).
NT-MBNR

CHANGE OF NAME
★ I, MOHAMMED SADIQ S/o MOHAMMED BABAR, R/o H.No: 5-4-85/F/19/1-A, Tayyab Nagar, Ramaiah Bowli, Mahabubnagar Town and Dist. T.S., hereby state my Daughter's name changed from SHAIK ARFA ANAM (old name) to SHAIK SHIFA TABASSUM (new name).
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

నిధులు వెనక్కి పంపడంలో ఆంతర్యమేమిటి ?

- రూ 4.76కోట్ల మున్సిపాలిటీ నిధులు రద్దు.. సిగ్గు చేటు
- ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి
- మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్

వనపర్తి, ఫిబ్రవరి 20 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వనపర్తి పట్టణ అభివృద్ధి కోసం సీఎం నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన నిధులను వెనక్కి పంపడంలో ఆంతర్యమేమిటని, దీనిపై స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పాలని మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లతో కలిసి డిమాండ్ చేశారు. మంగళవారం మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి నివాసంలో మున్సిపల్ చైర్మన్ మీడియా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. 2016 నుంచి 2023-24 వరకు మంజూరైన రూ.4.76కోట్ల ప్రత్యేక అభివృద్ధి నిధులను ఎందుకు రద్దు చేసినట్లు కలెక్టర్, ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రజలకు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత ప్రభుత్వహయాంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పట్టణ అభివృద్ధి కోసం సీఎం నిధుల నుంచి ప్రత్యేక నిధులను తీసుకొస్తే ప్రస్తుత ఎమ్మెల్యే అభివృద్ధి కొనసాగించకుండా నిధులను రద్దు చేసి వెనక్కి పంపడం ఎంత వరకు సమంజసమన్నారు. పట్టణంలో రోడ్డు వెడల్పు పనులను అన్ని మతాలు, వర్గాల వారి సంస్కృతులను కాపాడుకుంటూ ఒప్పించి చేపట్టడం జరిగిందని, అటువంటిది తమరు వచ్చిన వెంటనే ఒక వర్గం వారికి ఒత్తాసు పలుకుతూ రోడ్డు వెడల్పు లేదంటూ వారి ఆలయ ప్రాంగణానికి మరమ్మతులు చేపట్టడం ఏమిటిని ప్రశ్నించారు. మీరు తీసుకుంటున్న నిర్ణయాల వల్ల మతసామరస్యానికి విఘాతం కలిగే విధంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన పనులు, ప్రారంభోత్సవాలకు కొబ్బరికాయలు కొట్టి అది తమ ఘనతగా చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల్లో 6 గ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒక్కటి అమలు చేసి వాళ్లని పరేషాన్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మిగతా గ్యారెంటీల విషయం అసెంబ్లీ సమావేశాల్లో ఊసే లేదన్నారు. కల్యాణ లక్ష్మికి తులం బంగారం కలిపి ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు దాని ధ్యాసే లేదు , ధాన్యం కొనుగోలుపై బోనస్ రూ.500 ఇచ్చుడు ఏమో గానీ వడ్లే కొనే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గృహజ్యోతి పేరుతో 200యూనిట్లు ఉచిత కరెంట్ అంటూ దానికి పలు కారణాలు చూపుతూ కాలయాపన చేస్తున్నారు. ఉచిత కరెంట్ ఏమో కానీ వేసవిలో కరెంట్ కోతలు మాత్రం గ్యారెంటీగా అమలు చేస్తారని ప్రజలు అనుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో ఎమర్జెన్సీ రోజులను గుర్తు తెస్తున్నారన్నారు. పదేండ్లుగా సాగు, తాగునీరు, కరెంట్ ఢోకాలేకుండా ప్రజలు జీవనం సాగించారని, నాడు వలసలు పోయిన గ్రామాల్లో తిరిగి జనజీవనం సాగిందని, కానీ నేడు మళ్లీ వలసలు పోయే రోజులు వస్తాయో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నా రు. ఇప్పటికే తాగు, సాగునీటికి, కరెంట్‌కు ఇబ్బందులకు గురవుతున్నా రన్నారు. రానున్న స్థానిక, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పాకనాటి కృష్ణ, నాగన్నయాదవ్, కంచెరవి, సమద్, గొర్రెల కాపరుల సంఘం మాజీ చైర్మన్ కురుమూర్తి యాదవ్, నాయకులు రహీం, తిరుమల్, అశోక్, జోహెబ్ పాల్గొన్నారు.

తాసీల్దార్ల బాధ్యతల స్వీకరణ

మల్దకల్/ధరూరు/ మానవపాడు/ పెద్దమందడి, ఫిబ్రవరి 20 : జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాలో వివిధ మండలాల్లో తాసీల్దార్లు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మల్దకల్ తాసీల్దార్‌గా జుబేర్ మైనొద్దీన్, ధరూరు తాసీల్దార్‌గా కె.వెంకట్రావు, మానవపాడు తాసీల్దార్‌గా వహిదా ఖాతూన్, అలాగే పెద్దమందడి తాసీల్దార్‌గా వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. తాసీల్దార్లకు కార్యాలయ సిబ్బంది పూల బొకే అందజేసి స్వాగతం పలికారు.

కొత్తకోట ఎక్సైజ్ సీఐగా కరుణ

కొత్తకోట, ఫిబ్రవరి 20 : కొత్తకోట ఎక్సైజ్ సీఐగా కరుణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఓంకార్‌గౌడ్ హైదరాబాద్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో కరుణ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

తాసీల్దార్‌కు సన్మానం

అయిజ, ఫిబ్రవరి 20 : మండల రేషన్ డీలర్లు మంగళవారం తాసీల్దార్ జ్యోతిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా డీలర్ల సమస్యలను పరిష్కరించాలని వారు తాసీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు పెద్ద శ్రీను, రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాములు, నాయబ్ తాసీల్దార్ విమోచన్, ఆర్ఐలు దుర్గాసింగ్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లిలో పారిశుధ్యచర్యలు

పాన్‌గల్,ఫిబ్రవరి20 : మండలంలోని కేతేపల్లి గ్రామంలో గ్రామప్రత్యేకాధికారి లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం పారిశుధ్యచర్యలు చేపట్టారు. ప్రధానరోడ్ల వెంటా చెత్తా చెదారం, దుమ్ము, కంపచెట్లు తొలగింపు తదితర పనులు చేపట్టారు. ఈసందర్భంగా ఎంఈవో లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ సంపూర్ణ పారిశుధ్యానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కారోబార్ ఆంజనేయులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

నోటరీ గడువు పెంపుపై ఖండన

ఆత్మకూరు, ఫిబ్రవరి 20 : ఆత్మకూరు సీనియర్ న్యాయవాది తిప్పారెడ్డి నోటరీ రెన్యువల్ గడువు పెంపుపై ప్రచురించిన వార్తపై స్థానిక బార్‌అసోసియేషన్ మంగళవారం ప్రకటనలో ఖండించింది. 1988 నుంచి నిరంతరంగా నోటరీ గడువు పొడగించబడుతున్న ఏకైక న్యాయవాది తిప్పారెడ్డి అని ప్రస్తుత బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అక్కల నారాయణగౌడ్ ప్రశంసించినట్లు ముద్రింపబడిన వాక్యంతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టంచేశారు. తన ప్రమేయం లేకుండా ప్రచురింపబడిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.

భక్తిశ్రద్ధలతో ఆరుద్ర నక్షత్ర పూజలు

కొత్తకోట, ఫిబ్రవరి 20 : మండలంలోని కానాయపల్లి స్టేజీ సమీపంలోని దత్త కోటిలింగేశ్వర ఆలయంలో మంగళవారం శివుడి జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్ర పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శివలింగానికి ఏకరుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్య క్రమంలో శేఖరయ్య, మహేశ్వర్, అర్చకులు జగదీశ్, అనిల్ పాల్గొన్నారు.

సరస్వతీ పూజ..

అలంపూర్, ఫిబ్రవరి 20: పట్టణంలోని మాంటిస్సోరి రెసిడెన్సీయల్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తి శ్రద్ధలతో సరస్వతీ పూజ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సరస్వతీమాత పూజ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి

పాన్‌గల్, ఫిబ్రవరి 20: మండలంలోని తెల్లరాళ్లపల్లి తండాలో మంగళవారం సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, ఎస్సై వేణు మాట్లాడుతూ సేవాలాల్ గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు అందించారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నీలమ్మ, నాయకులు రాజునాయక్, బాల్యానాయక్, రవితేజ నాయక్ కిషన్‌నాయక్, హర్యానాయక్ పాల్గొన్నారు.

వైభవంగా ప్రతిష్ఠాపనోత్సవాలు

మల్దకల్, ఫిబ్రవరి 20 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం పక్కన మడివాల మాచిదేవి విగ్రహా ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం వేద పండితుడు జ్యోషి రమేశాచారి ఆధ్వర్యంలో గణపతి పూ జ, పుణ్యాహవాచనం, గోపూజ, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ఠ హోమాలు, జలాధివాసం మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన రజక సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఎంపీఎల్‌డీ విద్యార్థినికి గోల్డ్‌మెడల్

గద్వాలటౌన్, ఫిబ్రవరి 20 : జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ పూర్తి చేసిన నందిని పీయూ పరిధిలో గోల్డ్‌మెడల్ సాధించింది. కళాశాల ప్రిన్సిపాల్ కలందర్‌పాషా, అధ్యాపకులు మంగళవారం నందినిని అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీపతినాయుడు, అధ్యాపకులు ఉన్నారు.

సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం

- కలెక్టర్ తేజస్ నందలాల్‌పవర్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూర్ మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూరు, ఫిబ్రవరి 20 : సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం పట్టణంలో కలెక్టర్ తేజస్ నందలాల్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో జరిగిన ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి వారు హాజరయ్యారు. చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణంలోని వివిధ సమస్యలను పాలకసభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి రాజకీయాలకతీతంగా సమిష్టి నిర్ణయాలతో పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమావేశంలో రూ.8కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు చేశారు. అంతకుముందు కసూర్బా విద్యాల యం సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడారు. అలాగే సర్కారు దవాఖానను పరిశీలించి నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. దవాఖానలో పట్టణానికి చెందిన కుర్ని నాగమ్మ స్మారకార్థం ఆమె మనువడు రవికాంత్ దంపతులు విరాళంగా బహూకరించిన ఆర్‌వో ప్లాంట్‌ను కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించా రు. అనంతరం డిగ్రీ కళాశాలను సందర్శించిన వారు విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కల్లుగీత సంఘం చైర్మన్ నాగరాజ్‌గౌడ్, కమిషనర్ నాగరాజు, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేద్దాం

అమరచింత, ఫిబ్రవరి 20 : అమరచింత మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునేందుకు సమిష్టిగా కృషి చేద్దామని కలెక్టర్ తేజస్‌నందలాల్‌పవర్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ మంగమ్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన బడ్జెట్ ప్రత్యేక సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు ఆర్టీసీ కొత్తబస్టాండ్, డంపింగ్‌యార్డ్‌ను అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్‌తో కలిసి వారు పరిశీలించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మదనాపురం, ఫిబ్రవరి 20 : మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను మంగళవారం తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి: కలెక్టర్ సంతోష్

ఇండోర్ స్టేడియంను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, ఫిబ్రవరి 20 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇండోర్‌స్టేడియం, తేరుమైదానంలో ఖేలో ఇండియా క్రీడా కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఇండోర్ స్టేడియంలో జిమ్, షటిల్, తైక్వాండో ఇతర సదుపాయాలు కల్పించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఇండోర్‌స్టేడియం, తేరుమైదానాలు క్రీడలకు ఎంతో అనువుగా ఉన్నాయన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్‌లో ఉద్యోగాలకు రిజర్వేషన్ వర్తిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్, కరాటే, ఫుట్‌బాల్ తదితర క్రీడల్లో రాణించిన విద్యార్థులను అభినందించారు. అంతకు ముందు కలెక్టర్ క్రికెట్, షటిల్ ఆడుతూ క్రీడాకారులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయులు ఆనంద్, జితేందర్, విజయ్, కృష్ణ, శ్రీనివాసులు, హైమావతి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యంతో ముందుకు సాగాలి

గట్టు, ఫిబ్రవరి 20 : విద్యార్థులు ఒక నిర్దిష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. మండలంలోని చాగదోణ, మాచర్ల, మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. అందుకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు, రివిజన్ టెస్ట్‌లు, స్టడీ అవర్స్ నిర్వహించి అందరూ విద్యార్థులు 9.5 జీపీఏ సాధించేలా తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ్‌కుమార్, ఇన్‌చార్జి డీఈవో ఇందిర, తాసీల్దార్ సరితరాణి, ప్రత్యేక అధికారి ప్రియాంక, ఎంపీడీవో చెన్నయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఖాజా, నర్సింహులు, ఎంఈవో కొండారెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ ఫ్లోరెన్స్ రాణి, జిల్లా కోఆర్డినేటర్ రఘు, ప్రిన్సిపాల్ వాణి తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి తిక్కవీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

బ్రహ్మోత్సవాల పోస్టర్లను విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అయిజ, ఫిబ్రవరి 20 : పట్టణంలోని తిక్కవీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను ఈ నెల 27 నుంచి మార్చి 11వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం బ్రహ్మోత్సవాల పోస్టర్లు, బుక్‌లెట్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 27 వ తేదీన తిక్కవీరేశ్వర స్వామి ఉత్సవ విగ్రహ ఊరే గింపు, చట్టసేవ, 28న ప్రభోత్సవం, 29న రథోత్సవం, మార్చి 1న సందెరాళ్లు, దొబ్బుడు గుండు, ఇసుక సంచులు ఎత్తు పోటీలు, 2న అంతర్రాష్ట్ర భజన పోటీలు, 2,3న ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్, 3 నుంచి 7 వరకు సాంస్కృతిక కా ర్యక్రమాలు, 4న జాతీయ స్థాయి కుస్తీ, 5న అంతర్రాష్ట్ర ఒంటెద్దు బండ్ల గిరక , 6న అంతర్రాష్ట్ర పొట్టేళ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

అంజనగిరి వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 20 : మండలంలోని గట్టుకాడిపల్లి అంజనగిరి శ్రీలక్ష్మీ అలివేలు మంగా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 25వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని అంజనగిరి భక్తబృందం సభ్యులు తెలిపారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలకరించి ప్రత్యేక పూజలతో ఉత్సవాలను ప్రారంభించారు. మొదటి రోజు మంగళవారం ఉదయం క్షీరాభిషేకం, రాత్ర